ఈ వారం ఎన్నికయిన కథ

# బ్రతుకు బండలు చేసిన సారా

సి.హెచ్. నాగార్జున శర్మ



**అదొక పేద కుటుంబం. భార్యాభర్తలిద్దరూ కూలిపని చేసుకుంటూ జీవనం సాగిస్తుంటారు. వారి పేర్లు సీతాలు, రత్తయ్య. వాళ్ళు చదువుకోలేదు. అందుక్కారణం వాళ్ళమ్మా నాన్నలు వాళ్ళని స్కూలుకు పంపకుండా వాళ్ళతోబాటు కూలిపనికి తీసుకెళ్ళేవాళ్ళు. దాంతో అదే వారి వృత్తిగా స్థిరపడిపోయింది.**

సీతాలు, రత్తయ్యకు ఒక్కగానొక్క కొడుకు. అతనిపేరు శివుడు.

రత్తయ్యకి సారా తాగే అలవాటుంది. భార్య సీతాలు రత్తయ్యతో సారా తాగే అలవాటు మానుకోమని లెక్కలేనన్నిసార్లు చెప్పింది. భార్యతో మానేస్తానంటూనే ఇంటికి తాగొస్తుంటాడు. ఈ తతంగం వారి పెళ్ళయిన దగ్గర్నుంచి జరుగుతూనే వుంది.

తను ఇంటికి తాగొచ్చినప్పుడల్లా భార్య సీతాలు తిట్ల దండకంతో అతడ్ని ఆడిపోసుకుంటుంది. దాంతో రత్తయ్యకి సారామత్తు దెబ్బకు వదలిపోయి సీతాలుతో కాళ్ళ బేరానికొస్తాడు. ఇక తాగనంటే తాగనని భరోసా ఇస్తాడు. ఆ మాటలకు సీతాలు మనసు కరిగి భర్త కోరికల్ని తీరుస్తుంటుంది.

* * *

మరుసటి రోజు రత్తయ్య వ్యవహారం షరా మామూలే. అతడు చెప్పినమాటను నిలబెట్టుకోలేక తాగొచ్చి "తప్పయిపోనాదే" అని అంటాడు.

ఆ మాటలు విన్న సీతాలు "ఈ పెపంచంలో ఎవురైనా మారుతారుగానీ నువ్వు మాత్రం మారవు. నీకెన్నిసార్లు సెప్పినా సెవిటోడి సెవిలో సెంకం ఊదినట్టుండాదేగానీ నీ ప్రవర్తనలో మాత్రం ఇసుమంతయినా మార్పు రాదయ్యా! నీకదొక యసనంలాగా అయిపోనాది. నిన్నా భగమంతుడు కూడా మార్చలేడు" అని అంటుంది భర్తనుద్దేశించి.

* * *

సీతాలు, రత్తయ్య బతుకులాగా శివుడి బతుకు కాకూడదని శివుడ్ని స్కూలుకు పంపుతుంది. శివుడు క్రమం తప్పకుండా స్కూలుకెళ్ళి చదువుకుంటాడు.

శివుడికి ఎనిమిదవ తరగతి సంవత్సరాంతం పరీక్షల్లో స్కూలుకంతటికీ ఎక్కువ మార్కులు రావడంతో ప్రభుత్వం వారు అతడికి మెరిట్ స్కాలర్‌షిప్ మంజూరు చేస్తారు. ఆ విషయం శివుడు స్కూలు నుంచి ఇంటికి రాగానే తన తల్లితో చెబుతాడు.

"అమ్మా! నాకు పరిచ్చల్లో అందరికంటే ఎక్కువమార్కులు వచ్చినందుకు పెభుత్వంవారు నాకు అయిదొందల రూపాయలిస్తారంట" అని చెప్పాడు.

ఆ మాటలువిన్న తల్లి కొడుకుతో "అట్టాగా! నా బంగారుకొండ" అని అక్కున జేర్చుకుని ముద్దు పెట్టుకుని "డబ్బులెప్పుడిస్తారంటా?" అని అడిగింది.

"రేపు సాయంకాలం మా మాస్టారు తీసుకొచ్చి నీ చేతికిస్తారట" అని చెప్పాడు.

* * *

మరునాడు ఉదయం ఎప్పటిలాగే భార్యాభర్తలిద్దరూ కూలిపనికెళ్ళారు. శివుడేమో స్కూలుకెళ్ళిపోయాడు.

కూలిపని నుంచీ ఎప్పుడూ చీకటిపడ్డాక వచ్చే సీతాలు ఆ రోజు సాయంకాలం స్కూలు వొదిలే సమయానికి ఇంటికాడ తన కొడుకు, మాస్టార్ల రాక కోసం ఎదురుచూస్తూ ఉంటుంది.

ఇంతలో కొడుకు శివుడు, శివుడితోపాటు మాస్టారి రాకను గమనించి సీతాలు మాస్టారితో "నమస్కారం మాస్టారూ! బాగుండారా!" అని అడిగింది.

"ఆ బాగున్నానమ్మా. అన్నట్టు మీ అబ్బాయి శివుడు ఈ సంవత్సరం స్కూల్లో అందరికంటే ఎక్కువ మార్కులు సంపాదించాడు. చాలా తెలివైనవాడు. ప్రభుత్వం అతడికి మెరిట్ స్కాలర్‌షిప్ కింద అయిదొందల రూపాయలిచ్చారు. ఇదిగోమ్మా! జాగ్రత్త, వీటిని వాళ్ళయ్య చేతికి దొరక్కుండా చూడమ్మా. మరో

"నాలుగు రోజుల తర్వాత పరీక్ష ఫీజు కట్టాలి" అని చెప్పి మాష్టారు ఇంటి ముఖం పట్టాడు.

"అట్టాగేనయ్యా!" అని మాష్టారితో అన్నది శివుడి తల్లి.

"అమ్మా! అయ్య ఇంటికొచ్చే టైం అవుతా వుండాది. ఈ డబ్బులున్నట్లు అయ్యకు తెలవనియ్యద్దు. జాగ్రత్తగా దాచు. అయ్యకు తెలీని చోటులో ఈ డబ్బు దాచిపెట్టేయి. నీ దగ్గరుంటే నిన్ను కొట్టయినా డబ్బులు తీసుకుని సారాకు తగలేస్తాడు" అని అన్నాడు శివుడు.

ఆ మాటలు విన్న సీతాలు కొడుకుతో "ఆ యసయం నీకెందుకూ! నేను సూసుకుంటాలే. నువ్వు అన్నం తిని నిచ్చింతగా పడుకో" అన్నది. తల్లి.

* * *

శివుణ్ని నిద్దరపుచ్చుతూ సీతాలు రత్తయ్య కోసం ఎదురు చూస్తూ కూర్చుంది.

ఆ రోజు రాత్రి భర్త ఇంటికొచ్చేసరికి రాత్రి ఎనిమిదైంది. సారావాసన గుప్పుగుప్పున భార్య ముక్కు పుటాలని అదరగొడుతున్నది. పవిట చెంగుని ముక్కుకు అడ్డం పెట్టుకుని భర్తతో "ఇయాల సంపాయించిన కూలి డబ్బులతో పీకలదాకా తాగొచ్చినట్టుండావే. ఇట్టాగయితే సంసారమెట్టాగయ్యా గడిచేది? పిల్లాడి ఇసుకూలు పీజెట్టా కట్టేది? ఇంటికి కావాల్సిన సామాన్లు నిండుకుండె. కట్టెపుల్లలు అయిపోతా వుండాయి. వాటికంతా డబ్బులు ఏడనుండి వొస్తాయి సెప్పు?" అని ఖర్చుల దండకం ఏకరువు పెట్టింది.

సీతాలు అరచి గీపెట్టినా భర్తకు మాత్రం చీమ కుట్టినట్లయినా లేదు. తాగిన మైకంలో తనున్నాడు.


"ఏం? నాను సెప్పిందేమయినా సెవికెక్కిందా? లేదా?" అని రత్తయ్యవైపు చూసింది. చూస్తే ఇంకేముందీ ఆయనగారు మత్తుగా పడుకోనున్నాడు. ఇక లాభం లేదని సీతాలు రత్తయ్యకి సారామత్తు వదిలించడానికి, భర్తని బాత్‌రూమ్ లోనికి లాక్కెళ్ళి చన్నీటితో తలారా స్నానం చేయించడంతో సారామత్తు వదిలి ఈ లోకంలోకొచ్చాడు. తర్వాత ఇద్దరూ కలిసి అన్నం తిని నిద్రపోయారు.

* * *

మరునాడుదయం రత్తయ్య వొళ్ళు విరుచుకుని నిద్రలేచి సీతాలుని డబ్బులడుగుతాడు.

అందుకు సమాధానంగా సీతాలు తన దగ్గర డబ్బులు లేవని చెబుతుంది. మరొకసారి

## పాపం పాత ప్రియుడు!



**'ఛీ! పో'** అన్నా సరే కొంతమంది అస్సలు పట్టించుకోని మనుషులుంటారు. ముఖ్యంగా ప్రియురాలు అలిగి అలాంటి ఛీఛీలు ఎన్ని అన్నా ప్రియులు ఏమాత్రం పట్టించుకోరు. ఇక్కడ మన 'ఛీఛీ' (గోవిందా ముద్దు పేరు) పరిస్థితి అలాగే ఉంది. చూసీ చూడనట్టు తనను తప్పించుకు తిరుగుతున్న రాణీముఖర్జీ వెంటబడి ఆమె దృష్టిలో పడటానికి గోవిందా పడే తిప్పలు చెప్పనలవి కాకుండా ఉన్నాయి. ప్రక్కన కూర్చున్నా రాణీ గోవిందాని గుర్తు పట్టటం లేదంటే దాన్ని బట్టైనా ఎవరైనా అంచనా వేయవచ్చు. ఓ పార్టీలో కూర్చున్న రాణీ చేతిని గోవిందా ముద్దాడుతుంటే ఆవిడగారు మాత్రం అదేం పట్టనట్లుగా ఎటో చూస్తోంది చూడండి పాపం పాత ప్రియుడి పాట్లు!

డబ్బులివ్వమని రెట్టించి అడుగుతాడు రత్తయ్య.

"లేవని నీక్కాదూ చెప్పేది" అన్నది కాస్తంత కటువుగా.

"నువ్వు మర్యాదగా అడిగితే యాడిస్తావు? నాలుగు తగిలిస్తే డబ్బులు నీ నుంచి వాటంతట అవే వస్తాయి" అని భార్య జుట్టు పట్టుకుని లాగి మరీ కొడతాడు.

"నువ్వు నన్ను కొట్టడం కాదు గదా నాప్రాణం తీసినా నా దగ్గర డబ్బులు మాత్రం లేవు" అని ఏడుస్తూ చెబుతుంది. ఇక భార్యని కొట్టడం ఆపి "దరిద్రం ఎక్కడుందిరా అంటే మనింట్లోనే వుందని సెప్పొచ్చు. నేను నిన్ను ఎప్పుడు డబ్బులు అడిగినా లేదని సెబుతావు ఛీ.." అని భార్యని చీదరించుకుని రత్తయ్య ఇంట్లోంచి బయటకు వెళ్ళిపోయాడు.

* * *

మరుసటి రోజు కూలిపనికెళ్ళి సీతాలు సాయంకాలం చీకటి పడుతుండగా ఇంటి కొస్తుంది. ఇంటికొచ్చేపాటికి శివుడు చదువు కుంటున్నాడు. వంటింట్లో సామాన్లన్నీ చిందం వందరగా పడివుండటంతో శివుడితో "ఇంటికి మీ అయ్య వచ్చిండా?" అని అడిగింది.

"ఆ అవునమ్మా! అయ్య వచ్చి డబ్బులకోసం వంటిల్లంతా వెదికిండు. ఆ వెదికేటప్పుడు కొన్ని సామాన్లు కింద పడినాయి. మళ్లీ ఇప్పుడేవొస్తానని బయటికెళ్ళాడు" అని అన్నాడు.


"మరయితే మీ అయ్యకు తెలవకుండా దాచిపెట్టిన కాలర్‌సిప్ డబ్బులు ఉన్నాయేమో సూడు" అని అన్నది.

శివుడెళ్ళి చూసి "అమ్మా! నా స్కాలర్‌షిప్ డబ్బులు నువ్వు దాచిపెట్టిన చోట లేవమ్మా!" అని అన్నాడు.

"లేవా? ఆ దొంగసచ్చినోడు తీసుకెళ్ళిపోయి సారాకొట్టుకు తగలేసి పీకలదాకా తాగొస్తాడు" అని అన్నది.

"మరి రేపు నేను పరిచ్చ పీజు ఎలా కట్టేదమ్మా" అని ఏడుపులంగించుకున్నాడు నకొడుకు.

"రేపు నేను ఇసుకూలుకొచ్చి మీ



మాస్టారితో జెబుతాన్లే. రేపు ఎల్లుండి లోపల మా పిల్లోడి పరిచ్చ పీజు కడతానని. నువ్వు ఏడవబాక" అని ఏడుస్తున్న కొడుకును సముదాయించింది.

ఇంతలో ఓ పిడుగులాంటి వార్త మోసుకొచ్చాడు సీతాలు పక్కింటబ్బాయి. అదేమిటంటే "రత్తయ్య తప్పతాగి స్పృహలేకుండా పడిపోయున్నాడు. అతడ్ని గోరమెంటు ఆసుపత్రిలో సేరిపించి చికిత్స సేస్తున్నార"ని చెప్పాడు.

ఆ మాటలు విన్న సీతాలు, కొడుకు శివుడు క్రమం తప్పకుండా ఓ నెలరోజుల పాటు వాడిన తర్వాత ఆపరేషన్ చెయ్యాలి" అని చెప్పాడు.

"అట్టాగే దాకటేరు బాబూ" అని సీతాలు రత్తయ్యని ఆసుపత్రి నుంచీ ఇంటికి తీసుకెళ్ళింది.

ఇంటికెళ్ళాక సీతాలు భర్తతో "సారా తాగి తాగి నీ ఆరోగ్యం ఎంత పాడుసేసుకున్నావో సూడు. ఇంతకాలం నేను సెప్పినమాటలేవీ నీకు సెవికెక్కకపాయ. నువ్వు గనక ఇకమీదట సారా తాగితే బతకవని, చచ్చిపోతావని నిన్ను లివర్ దెబ్బతింటుంది. దానివల్ల మనిషికి ఆకలి కాదు. తిన్న ఆహారం సరిగ్గా జీర్ణంకాదు. తత్ఫలితంగా మనిషి నీరసించి పోవడం, బరువు కోల్పోవడం, వ్యాధి నిరోధక శక్తి నశించడం, మూత్రపిండాలు పాడైపోవడం లాంటి పరిణామాలు జరుగుతాయి. ఈ కారణాలవల్ల మనిషి చనిపోవడం జరుగుతుంది.

ఆ మనిషి చనిపోయిన తర్వాత తనని నమ్ముకుని బతుకుతున్న భార్యా, పిల్లల బతుకు బుగ్గిపాలవుతుంది. సమాజంలో వాళ్ళు


# కథలు రాయాలని వుందా?

**నూతన కథారచయిత(త్రు)లకు చక్కని అవకాశం. రచయితగా మీ ప్రతిభా పాటవాన్ని పెంపొందించుకోండి.**

**ఉత్తమ కథకు రూ. 250/- బహుమతి.**

క్రింద ఇచ్చిన అంశం ఆధారంగా, రెండు లేదా మూడు అరఠావులకు (ఒకవైపున) మించకుండా చక్కని కథను రాసి పంపించండి. కథ ఎటువంటి పరిస్థితులలోనూ మూడు అరఠావులకు మించరాదు. కథ స్వయంగా ఊహించి రాయాలి. లేదా ఏదైనా వార్తాపత్రికలోని 'వార్త' ఆధారంగా కూడా కథను అల్లవచ్చు.

ఇంతకుముందు ప్రచురించిన కథలను అనుకరించడం, కాపీ కొట్టడం చేయకూడదు. కథతోపాటు రచన నా స్వంతమేనన్న హామీ పత్రం జతపర్చాలి.

మీరు రాసే కథ మొదటిపేజీ లేదా చివరిపేజీ వెనక మీ పూర్తి చిరునామా (పోస్టల్ అడ్రస్) రాయడం మరవరాదు.

సెలక్టుకాని రచనలు తిప్పి పంపడం జరగదు. ఈ పత్రిక విడుదలయిన వారంలోగా కథ మాకు అందేలా పంపాలి.

మాకు వచ్చిన కథల్లో వారానికి ఒక ఉత్తమకథను ఎన్నిక చేసి ప్రియదత్త వారపత్రికలో ప్రచురిస్తాము.

ఈ ప్రచురించిన కథకు రూ. 250/- పారితోషికంగా

**ప్రముఖ వాస్తుశాస్త్ర నిపుణులు, స్వర్ణకంకణ గ్రహీత, వృక్షమిత్ర, గృహసంస్కర్త**

**శ్రీ గౌరు తిరుపతిరెడ్డిగారు ఎం.ఓ.ద్వారా రచయితకు అందజేస్తారు.**

వారం వారం ఇటువంటి రచన ఒకటి ప్రచురించడం జరుగుతుంది. మీ కథను 'అభ్యుదయం' శీర్షికకు ఎడిటర్ ప్రియదత్త సచిత్రవారపత్రిక, 103/1, లజ్ చర్చి రోడ్, మైలాపూర్, చెన్నై - 600 004 చిరునామాకు పంపాలి. కవరుమీద 'అభ్యుదయం శీర్షిక'కు అని రాయడం మరవకండి.

**- ఎడిటర్**

**'బ్రతుకు బుగ్గిచేసిన సారా'** అన్న అంశం ప్రాతిపదికగా రచన చేయాలి.


వున్నఫళంగా గవర్నమెంటాసుపత్రికి వెళ్ళారు. అక్కడ రత్తయ్యకు ఎక్సిరేలు, బ్లడ్ టెస్టులు, యూరిన్ టెస్టులు వగైరాలన్నీ చేశారు. చావుతప్పి కన్నులొట్టిపోయిందన్న చందాన రత్తయ్యను పరిక్ష చేసిన డాక్టర్లు అతడ్ని ప్రాణాపాయస్థితి నుంచీ తప్పించారు.

ఇంతలో సీతాలు అక్కడికొచ్చి "దాకటేరు బాబూ! మా ఆయనకు ఎట్టాగుంది బాబూ" అని అడిగింది.

"సమయానికి ఆసుపత్రికి తీసుకొచ్చారు కాబట్టి బతికి బయటపడ్డాడు. మీ ఆయన ఇకమీదట సారా జోలికి పోతే మాత్రం ఎక్కువకాలం బతకడు. నువ్వెట్టాగైనా మీ ఆయన దగ్గర సారా తాగడం మానిపించాలి. ఇంతకాలం తను సారా తాగటానికి అలవాటు పడటం వల్ల లివర్ చెడిపోయింది. ఈ మాత్తర్లు ఆసుపత్రిలో పరిచ్చ చేసిన దాకటేరు సెప్పిందు. ఇకనుంచీ సారా తాగనని నాకు మాటియయ్యా! సారా తాగి నా బతుకు, ఆడి బతుకు బుగ్గిపాలు సెయ్యకయ్యా" అని కన్నీరు మున్నీరుగా ఏడుస్తూ చెప్పింది.

ఇంతలో అక్కడికి స్కూలు మాస్టారొచ్చాడు శివుడు స్కూలుకు రాని కారణమేంటో తెలుసుకోడానికి. పనిలో పనిగా మాస్టారు సీతాలు భర్తతో అంటున్న మాటలు విని "మా బాగా చెప్పావమ్మా! మీ ఆయనకు నువ్వెన్ని చెప్పినా మతికెక్కదు. మా లాంటి చదువుకున్న వాళ్ళు చెబితేనన్నా మతికెక్కుతుందేమో ప్రయత్నిస్తాను. అని రత్తయ్యతో "రత్తయ్యా! సారా తాగడంవలన అనర్థాలేగానీ ఉపయోగ మేమీ లేదయ్యా. అది తాగడంవల్ల ఆరోగ్యం పాడైపోతుంది. మొట్ట మొదట ఈ తాగుడువల్ల నిరాదరణకు గురవుతారు" అని సారా తాగడంవల్ల జరిగే కష్టనష్టాలను వివరించాడు మాస్టారు.

ఆ మాటలు విన్న రత్తయ్య "మాస్టారూ! సారా తాగడంవల్ల ఎన్ని నష్టాలున్నాయో, ఆరోగ్యం ఎలా పాడైపోతుందో ఇవరంగా సెప్పి నా కళ్ళు తెరిపించారు. నన్ను నమ్ముకుని బతుకుతున్న నా సీతాలు, నా కొడుకు బతుకులు బుగ్గిపాలు కాకూడదు. అందుకు నేను ఇకమీదట సారా తాగనని ఒట్టేసి జెబుతున్నాను మాస్టారు".

రత్తయ్యలో వచ్చిన ఈ మార్పుకు భార్య సీతాలు, కొడుకు శివుడు మరియు మాస్టారు ఆనందించి రత్తయ్యను అభినందించారు. *

*(ఈ రచయితకు బహుమతి సొమ్ము త్వరలోనే అందజేయబడుతుంది. - ఎడిటర్)*